క్లుప్తంగా

భూపంపిణీ చేయాలని నిరసన



నిరసన తెలుపుతున్న గ్రామస్తులు

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని కుక్కంబాకం గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వే నంబర్ 81లోని 82 ఎకరాల ప్రభుత్వ భూమిని నిరుపేదలకు పంపిణీ చేయాలని గ్రామస్తులు సోమవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. గ్రామంలో చాలా మంది కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని.. భూమి లేని పేదలకు పంపిణీ చేయాలని కోరారు.

సేవాభావం అలవర్చుకోవాలి



మాట్లాడుతున్న ప్రభాకర్‌రెడ్డి

ఏర్పేడు: విద్యార్థి దశ నుంచి సేవాభావాన్ని అలవర్చుకోవాలని ప్రిన్సిపల్ జీవీప్రభాకర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పాపానాయుడుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఎన్‌ఎస్‌ఎస్ దినోత్సవం జరిగింది. ఆయన మాట్లాడుతూ ఎన్‌ఎస్‌ఎస్ ద్వారా మానసిక, శారీరక ఎదుగుదల ఉంటుందన్నారు. పరిస రాల విజ్ఞానం పెరుగుతుందన్నారు. కళాశాల ప్రాంగణం, గ్రామాల పరిశుభ్రతపై అవగాహ న కలిగి ఉండాలని సూచించారు. ప్రజాస్వామి క విలువలు, ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొ నే సామర్థ్యాలను పెంచుకోవాలని చెప్పారు. జాతీయ సమైక్యత, సామాజిక నిర్మాణాన్ని పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీమన్నారాయణ, వెంకటసుబ్బమ్మ, సువర్ణ, అమరేశ్వర్‌రెడ్డి, సురేష్, శంకరప్ప, నారాయణరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక



జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన కారణి విద్యార్థులు

నాగలాపురం: మండలంలోని కారణి ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. ఇటీవల కేవీబీ పురం మండల అంజూరు జెడ్పీ హైస్కూల్‌లో జరిగిన ఎస్జీఎఫ్ నియోజకవర్గస్థాయి పోటీల్లో కారణి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు త్రోబాల్ పోటీల్లో పాల్గొని సత్తా చాటారు. విద్యార్థులు కావ్య, విజయ లక్ష్మి, తేజ, కనక, కెబెరా, శ్రీవాణి, జోషిత, లిఖిత, హిమబిందు, చేతన్ సాయి, దినేష్, పవన్ కుమార్ జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల పీడీ గంటదాము తెలిపారు. విద్యార్థులను పాఠశాల హెచ్‌ఎం జయకుమారి అభినందించారు. ఉపాధ్యాయులు సుబ్రమణ్యం, కుమార్, వెంకటరమణ, మల్లీశ్వరి, గోవిందరాజులు, విజయ, శివ ఉన్నారు.

ప్రతి జాబ్‌కార్డుదారునికీ 100రోజుల పని



ఉపాధి హామీ పనులను పరిశీలిస్తున్న డ్వామా పీడీ శ్రీనివాస ప్రసాద్

రేణిగుంట: ప్రతి జాబ్ కార్డుదారుడు 100 రోజుల పని చేయాలని డ్వామా పీడీ శ్రీనివాస ప్రసాద్ సూచించారు. మండలంలోని కరకంబాడిలో సోమవారం ఉపాధి హామీ పనులను ఆయన సోమవారం పరిశీలించారు. కూలీల సంఖ్యను మరింత పెంచాలని సూచించారు. రోజువారీ గిట్టుబాటు కూలీ దక్కేలా పనులను చేయించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏపీఓ జ్యోతిశ్రీ, సిబ్బంది పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి కూరగాయల వితరణ



ఆలయ చైర్మన్ అంజూరు శ్రీనివాసులుకు కూరగాయలను అందిస్తున్న దాత

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం నిత్యాన్నదానానికి హైదరాబాద్‌కు చెందిన ఎన్.వరప్రసాద్ 750 కేజీల సొరకాయలు, 200 కట్టల గోంగూర అందించారు. సోమవారం ఆయన శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయానికి విచ్చేసిన ఆయన చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులును కలిసి కూరగాయలను అందజేశారు. దాత వరప్రసాద్‌కు స్వామి వారి దర్శనం ఏర్పాట్లు చేయించి స్వామి, అమ్మవార్ల శేష వస్త్రాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

పూజలు నిర్వహిస్తున్న వేద పండితులు





ముక్కంటి చెంత పవిత్రోత్సవం



ఉత్సవమూర్తులకు అభిషేకాలు నిర్వహిస్తున్న పండితులు

శ్రీకాళహస్తి ముక్కంటీశ్వరున్ని దర్శించుకున్న భక్తులకు దేవతమూర్తుల ఆశీస్సులతో పాటు భక్తుల కోర్కెలు తీరి, దోషాలన్నీ హరించాలని కాంక్షిస్తూ సంప్రదాయ పద్ధతిలో దక్షిణ కైలాసంగా పేరుగాంచిన శ్రీకాళహస్తి ఆలయంలో పవిత్రోత్సవాలు నిర్వహించారు. సోమవారం ప్రారంభమైన ఈ పవిత్రోత్సవాలు ఐదురోజుల పాటు జరుగుతాయి. నిత్యపూజల్లో జరిగే తెలియకుండా జరిగే దోషాలను నివారించి, మూలవిరాట్లకు పునరుత్తేజం తెచ్చేందుకు ఏటా పవిత్రోత్సవాలు నిర్వహిస్తారు. తొలిరోజు ఆలయ స్థానాచార్యులు స్వామినాథన్ గురుకుల్, వేద పండితుల ఆధ్వర్యంలో పూజలు జరిగాయి. - శ్రీకాళహస్తి



వేదమంత్రాలను పఠిస్తున్న అర్చకులు



యజ్ఞపూజలు నిర్వహిస్తున్న వేద పండితులు

నైపుణ్యాల పెంపునకు వర్క్‌షాప్

శ్రీకాళహస్తి: విద్యార్థులు నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడం ద్వారా చదువు తరువాత మంచి ఉద్యోగాల్లో రాణిస్తారని మాస్టర్ ట్రైనర్స్ మస్తాన్, రామకృష్ణ అన్నారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ తరఫున నాంది ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు ఎంప్లాయిబిలిటీ స్కిల్స్‌పై వర్క్ షాప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్స్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్, అనలిటికల్ స్కిల్స్ ఎలా పెంపొందించుకోవాలో ఈ వర్క్ షాపులో అవగాహన కల్పిస్తామన్నారు. అంతేగాకుండా విద్యార్థులు వివిధ రకాల వ్యాపార సంస్థల్లో హెచ్‌ఆర్‌గా ఎలా రాణించగలరు ? ఇంటర్వ్యూ ఎలా చేయగలరు ? అనే అంశాలపైన కూడా అవగాహన కల్పిస్తామని తెలిపారు. తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు మాత్రమే ఈ వర్క్‌షాప్ జరుగుతుందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజశేఖర్ తెలిపారు. మాస్టర్ ట్రైనర్స్ మస్తాన్, రామకృష్ణ ఆధ్వర్యంలో వారం రోజులపాటు వర్క్‌షాప్ జరుగుతుందని, ఈ సదావకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం డాక్టర్ బి.రాజశేఖర్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ మాలతి, గాబ్రియల్ తదితరులు పాల్గొన్నారు



విద్యార్థులకు వర్క్‌షాప్‌పై అవగాహన కల్పిస్తున్న అధ్యాపకులు

పండిట్ దీనదయాళ్‌కు నివాళి



పండిట్ దీనదయాళ్ చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటిస్తున్న బీజేపీ నాయకులు



రేణిగుంటలో..

శ్రీకాళహస్తి: భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకులు పండిట్ దీనదయాళ్ జయంతి సందర్భంగా తిరుపతి జిల్లా బీజేపీ అధ్యక్షుడు డాక్టర్ చంద్రప్ప ఆధ్వర్యంలో సోమవారం కార్యాలయంలో నివాళులు అర్పించారు. అలాగే పట్టణంలోని స్థానిక పాత మద్రాసు బస్టాండ్ కూడలిలో పట్టణ అధ్యక్షుడు గరికపాటి రమేష్ బాబు ఆధ్వర్యంలో శ్రీ పండిట్ దీనదయాల్ ఉపాధ్యాయ జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై పుష్పాంజలి ఘటించారు. కార్యక్రమంలో రాష్ట్ర మాజీ కార్యదర్శి కండ్రిగ ఉమా, తిరుపతి జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు ఉమా సింగ్, పార్టీ కో–కన్వీనర్ ఎం.సుబ్రమణ్యం రెడ్డి, నాయకులు అమర్‌నాథ్, ఆనంద్, చంద్రశేఖర్, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

రేణిగుంటలో..

రేణిగుంట: హిందుత్వ పునరుజ్జీవనం కోసం కృషి చేసిన మహనీయులు పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ జయంతిని సోమవారం రేణిగుంట ఆర్టీసీ బస్టాండు ఆవరణలో బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి లింగారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు బీడీ బాలాజీ, విస్తారక్ సుందర్‌రాజ్, మునిరాజ, జాన్ మధుకర్, రాజ, ప్రేమ్‌కుమార్, వేణు తదితరులు పాల్గొన్నారు.

గణపతి బొప్పా మోరియా

పిచ్చాటూరు: గణపతి బొప్పా మోరియా..జై గణేశా అంటూ యువకుల కేరింతల నడుమ పిచ్చాటూరు గాంధీనగర్ గణనాథుని నిమజ్జనం భక్తి ప్రపత్తులతో సాగింది. సోమవారం సాయంత్రం గాంధీనగర్ గణపయ్యను ట్రాక్టర్‌పై ఉంచి వివిధ రకాల పుష్పాలు, విద్యుద్దీపాలతో అందంగా తీర్చిదిద్దారు. ప్రత్యేక పూజలు, నైవేద్యం, అన్నదానం అనంతరం సాయంత్రం 6 గంటలకు బయలుదేరిన గణనాథుడిని రాత్రి 9 గంటల సమయంలో అరణియార్ జలాశయంలో నిమజ్జనం చేశారు. యువకులు రంగులు చల్లుకుంటూ గణపతి బప్పా మోరియా.. అంటూ నిమజ్జనంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.



పిచ్చాటూరు: గాంధీనగర్‌లో నిమజ్జనానికి తరలివెళ్తున్న గణనాథుడు

గ్రీన్ అంబాసిడర్లకు సన్మానం

నాగలాపురం: గ్రీన్ అంబాసిడర్లను నాగలాపురం పంచాయతీ కార్యాలయం ఆవరణలో సోమవారం సన్మానించారు. గ్రామాల స్వచ్ఛతకు వారు చేస్తున్న కృషిని అభినందించారు. కార్యక్రమంలో సర్పంచ్ సుధా చిన్నదొరై, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అపరంజిరాజు, వైస్ సర్పంచ్ సునీత, కార్యదర్శి నాగరత్నమ్మ, జూనియర్ అసిస్టెంట్ ప్రవీన్‌కుమార్ పాల్గొన్నారు.



కార్మికులను సన్మానిస్తున్న సర్పంచ్

ఏర్పేడు ఎస్‌ఐగా జిలానీ



ఏర్పేడు: మండల సబ్ ఇన్‌స్పెక్టర్‌గా జిలానీ సోమవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ ఎస్‌ఐగా ఉన్న రఫీ బదిలీపై తిరుపతికి వెళ్లారు. తిరుపతి యూనివర్సిటీలో ఎస్‌ఐగా విధులు నిర్వహిస్తున్న జిలానీ ఇక్కడకు వచ్చారు. సోమవారం ఆయన జాయినింగ్ రిపోర్ట్‌ను ఏర్పేడు సీఐ శ్రీహరికి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామన్నారు.

సకాలంలో పన్నులు చెల్లించండి

శ్రీకాళహస్తి: పురపాలక సంఘం పరిధిలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇంటి పన్నులు, కొళాయి పన్నులు, ఖాళీ స్థలం పన్నులను ఈ నెల 30 లోపు చెల్లించాలని పురపాలక కమిషనర్ రమేష్‌బాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సకాలంలో పన్ను చెల్లించకపోతే మొదటి అర్ధ సంవత్సర ఇంటి పన్ను మీద వడ్డీ విధించబడుతుందని పేర్కొన్నారు. అందువల్ల పట్టణ ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించి శ్రీకాళహస్తి పురపాలక సంఘం అభివృద్ధికి తోడ్పడాలని ఆయన కోరారు. సమీపంలో ఉన్న వార్డు సచివాలయంలో, మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్‌లో కార్యాలయ పనివేళల్లో చెల్లించవచ్చని సూచించారు.

హరిత రాయబారులకు సన్మానం



హరిత రాయబారులను సన్మానిస్తున్న అధికారులు

శ్రీకాళహస్తి: మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా సోమవారం ముఖ్యఅతిథిగా జేసీఎస్ కన్వీనర్ నాగూర్ రెడ్డి ఆధ్వర్యంలో హరిత రాయబారులను సన్మానించారు. గ్రామాల్లో స్వచ్ఛతకు తోడ్పడుతున్న హరిత రాయబారులను సన్మానించినట్లు ఎంపీడీఓ రఫీఖాన్ అన్నారు. మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, హరిత రాయబారులు, విస్తరణాధికారి పీఆర్‌ఆర్ ప్రభురావు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణ పాటించాలి

ఏర్పేడు: విద్యార్థులు క్రమశిక్షణ పాటించాలని ప్రధానోపాధ్యాయుడు నిర్మల్‌కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని బండారుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమం జరిగింది. విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించారు. భరతమాత వేషధారణలో విద్యార్థినులు అలరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



భరతమాత వేషధారణలో విద్యార్థినులు

అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట



భూమిపూజ చేస్తున్న బియ్యపు పవిత్ర రెడ్డి, నాయకులు

శ్రీకాళహస్తి: అభివృద్ధి, సంక్షేమమే రెండు కళ్లలాగా భావించి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమార్తె బియ్యపు పవిత్ర రెడ్డి అన్నారు. సోమవారం ఆమె మండలంలోని రాచగున్నేరి గ్రామంలో సోమవారం నాడు–నేడు కార్యక్రమంలో భాగంగా రూ.30 లక్షల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంతో పాటు నాడు–నేడు కార్యక్రమంలో భాగంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు. అలాగే రాష్ట్రంలో విద్యకు పెద్దపీట వేస్తున్నారని చెప్పారు. అనంతరం ఆమె పాఠశాలలో జగనన్న గోరుముద్ద పథకం ద్వారా అందిస్తున్న భోజనం ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయంటే సీఎం జగనన్న పుణ్యమే అని కొనియాడారు. కార్యక్రమంలో రామచంద్రయ్య, భాస్కర్, పోలయ్య, సురేష్, మస్తానయ్య, రమణమ్మ, శివకుమార్‌యాదవ్, సురేంద్రయాదవ్, చెంచులక్ష్మి, ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి



మాట్లాడుతున్న ఎంపీడీఓ చంద్రశేఖర్

సత్యవేడు: మండల పరిధిలోని వైఎస్సార్ జగనన్న కాలనీల్లో ఇళ్ల స్థలాలు మంజూరైన లబ్ధిదారులు నిర్మాణ పనులు వేగంగా చేయాలని ఎంపీడీఓ చంద్రశేఖర్ అన్నారు. సోమవారం సాయంత్రం ఎంపీడీఓ కార్యాలయంలో హౌసింగ్ డీఈ శ్రీనివాసరావు, ఏఈ వెంకటసుబ్బయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ భానుప్రకాష్, వెల్ఫేర్ అసిస్టెంట్లతో ఇళ్ల నిర్మాణాలపై సమీక్షించారు. నవరత్నాల పథకంలో భాగంగా అర్హులైన వారందరికీ సొంత ఇల్లు ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇళ్ల స్థలాలు మంజూరు చేయడంతో పాటు రూ. 1.80 లక్షలు ఆర్థిక సాయం అందిస్తోందని ఎంపీడీఓ తెలిపారు. కాలనీల్లో నీటి, విద్యుత్ వసతులు, ఇసుక, సిమెంటు, ఇనుము అందుబాటులో ఉండేలా గృహ నిర్మాణ శాఖ సహకారంతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇంటి నిర్మాణాలు పూర్తి చేసిన వారికి మరుగుదొడ్డి నిర్మాణానికి రూ. 12 వేలు అదనంగా ప్రభుత్వం ఇస్తున్నట్లు లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు. మండల పరిధిలో 1731 లక్ష్యం కాగా 635 పూర్తి అయ్యిందని, శ్లాబ్ దశలో 153, బేస్‌మెంట్ లెవల్‌లో 662 ఇళ్లు ఉన్నాయని తెలిపారు. సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

జాబ్ కార్డున్న ప్రతి ఒక్కరికీ పనులు



మాట్లాడుతున్న ఎంపీడీఓ నరసింహారావు

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలో జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ పనులు కల్పించాలని ఎంపీడీఓ నరసింహారావు అన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఉపాధి హామీ పనులపై ఏపీఓ భానుప్రియ, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధి హామీ పనుల వద్ద తాగునీరు, నీడ కోసం టెంట్లు, ఫస్ట్ ఎయిడ్ బాక్సులు ఏర్పాటు చేయాలని సూచించారు. కూలీల సంఖ్య పెంచాలన్నారు. రోజుకు 5 వేల మంది పనిచేసేలా చూడాలని ఆదేశించారు. కూలీలు 4 గంటల పాటు పనిచేస్తే రూ. 272 వస్తుందని, దీనిపై వారికి అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి గ్రామ పంచాయతీలో పండ్ల తోటల పెంపకం వైపు రైతులు మొగ్గు చూపేలా చూడాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాలకు చెందిన రైతులను గుర్తించి వారి పొలాల్లో పూలు, మునగకాయలను సాగు చేయించాలని తెలిపారు. పంట, వరవ, నీటి గుంతల తవ్వకం తదితర పనులు చేయాలని పేర్కొన్నారు. ఏఓ త్రివిక్రమ్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో మెరుగైన వైద్య సేవలు



వైద్యసేవలు అందిస్తున్న సిబ్బంది

నాగలాపురం: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని ఎంపీడీఓ పీకేఎం బాబు అన్నారు. సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో జగనన్న ఆరోగ్య సురక్షపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వైద్య సిబ్బంది, వలంటీర్లు ప్రజల వద్దకే వెళ్లి వారి ఆరోగ్య స్థితిగతులను తెలుసుకుని వైద్య సేవలు అందించడమే జగనన్న సురక్ష కార్యక్రమం లక్ష్యమన్నారు. ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఎంపీపీ సింధూశ్యామ్, వైస్ ఎంపీపీ ఉదయ్ కుమార్, తహసీల్దార్ ప్రసన్నకుమార్, డిప్యూటీ తహసీల్దార్ ప్రేమ్‌కుమార్, సర్పంచ్ చిన్నదొరై, జేసీఎస్ కన్వీనర్ మోహన్ మొదలియార్, అపరంజిరాజు తదితరులు పాల్గొన్నారు.

బాలకృష్ణాపురంలో జగనన్న ఆరోగ్య సురక్ష

ఏర్పేడు: మండలంలోని ఆమందూరు పంచాయతీ బాలకృష్ణాపురంలో ఏర్పేడు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష పథకం కింద సోమవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్యసిబ్బంది గ్రామంలోని సుమారు 30 మందికి బీపీ, షుగర్, రక్త పరీక్షలు చేసి రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ప్రజలకు ఆరోగ్య సలహాలు, సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ దీప, ఆశ కార్యకర్త జయచిత్ర తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ రేణిగుంట నిర్మాణమే లక్ష్యం



మాట్లాడుతున్న డీఎల్‌పీఓ రూపారాణి

రేణిగుంట: స్వచ్ఛ రేణిగుంట నిర్మాణానికి ప్రజాప్రతినిధులతో పాటు ప్రజల సహకారం అవసరమని డీఎల్‌పీఓ రూపారాణి అన్నారు. రేణిగుంటలో సోమవారం స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రీన్ అంబాసిడర్లకు పంచాయతీ కార్యాలయం ఆవరణంలో ఘనంగా సన్మానించారు. సర్పంచ్ నగేశం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు సేకరించిన చెత్తను తడి చెత్త, పొడి చెత్తగా వేరుచేసి సంపద కేంద్రాలకు తరలించాలన్నారు. ప్రజలు కూడా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని స్వచ్ఛ రేణిగుంట నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ వెంకటరత్నమ్మ, పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, పంచాయతీ ఈఓ రవిచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏర్పేడులో..

ఏర్పేడు: మండలంలోని పాపానాయుడుపేటలో స్వచ్ఛతాహి సేవలో భాగంగా సర్పంచ్ లలిత ఆధ్వర్యంలో సోమవారం గ్రీన్ అంబాసిడర్లకు సన్మానించారు. అనంతరం విద్యార్థులు పురవీధుల్లో ర్యాలీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హరికృష్ణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పండిట్ దీనదయాళ్ జయంతి

సత్యవేడు: అట్టడుగువర్గాల అభ్యున్నతికి కృషి చేసిన వ్యక్తి పండింట్ దీనదయాళ్ ఉపాధ్యాయ అని బీజేపీ మండల అధ్యక్షుడు మునిప్రతాప్ అన్నారు. సోమవారం సత్యవేడులో బీజేపీ నాయకులు దీనదయాళ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్సీ మోర్చా తిరుపతి జిల్లా అధ్యక్షుడు మునికృష్ణయ్య, నాయకులు వాసు, మురళి, బుజ్జిబాబు, చెంచయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.